తెలియని మరుగైన క్రొత్తసంగతులు నేనికమీదట నీకు తెలియజేయుచున్నాను...యెషయా 48:6

# NBC TEAM INDIA

## NATIONAL BIBLE CONFERENCE TEAM INDIA

"A Movement for Bible - Based Teachings Across India"

# מוֹעֲדֵי יְהוָה

## మోఆదే యావె

## "యావె నియామక కాలములు"

### 1. פֶּסַח

#### పెసాఖ్ - పస్కాపండుగ

"మొదటి నెల పదునాలుగవ దినమున సాయంకాలమందు యావె పస్కాపండుగ జరుగును...లేవీ 23:5"

### 2. חַג הַמַּצּוֹת

#### ఖాగ్ హమ్మట్సోత్ - పొంగని రొట్టెల పండుగ

ఆ నెల పదునయిదవ దినమున యావెకు పొంగని రొట్టెల పండుగ జరుగును; ఏడు దినములు మీరు పొంగని వాటినే తినవలెను...లేవీ 23:6"

### 3. חַג הַבִּכּוּרִים

#### ఖాగ్ హబిక్కూరీమ్ - ప్రథమఫలముల పండుగ

"యావె మోషేకు ఈలాగు సెలవిచ్చెను,నీవు ఇశ్రాయేలీయులతో ఇట్లనుము నేను మీ కిచ్చుచున్న దేశమునకు మీరు వచ్చి దాని పంటను కోయునప్పుడు మీ మొదటి పంటలో ఒక పనను యాజకుని యొద్దకు తేవలెను...లేవీ 23:9,10"

## 4. חַג שָׁבוּעוֹת

### ఖాగ్ షావుఓత్ - వారముల పండుగ

"ప్రథమ ఫలములను అర్పించుదినమున, అనగా వారముల పండుగదినమున మీరు యావెకు క్రొత్త పంటలో నైవేద్యము తెచ్చునప్పుడు మీరు పరిశుద్ధ సంఘముగా కూడవలెను. నాడు మీరు జీవనోపాధియైన పనులేమియు చేయకూడదు...సంఖ్యా 28:26"

## 5. יוֹם תְּרוּעָה

### యోమ్ తెరూఆ - జ్ఞాప కార్థశృంగధ్వని దినము

"నీవు ఇశ్రాయేలీయులతో ఇట్లనుము ఏడవ నెలలో మొదటి దినము మీకు విశ్రాంతిదినము. అందులో జ్ఞాప కార్థశృంగధ్వని వినినప్పుడు మీరు పరిశుద్ధ సంఘముగా కూడవలెను...లేవీ 23:24"

NBC
"A Movement for Bible - Based Teachings Across India"
NBC EMA INDIA
Dr.John Raj

## 6. יוֹם הַכִּפּוּרִים

### యోమ్ హక్కిప్పూరీమ్ - ప్రాయశ్చిత్తార్థ దినము

"ఈ యేడవ నెల పదియవ దినము పాపము నిమిత్తమైన ప్రాయశ్చిత్తార్థ దినము; అందులో మీరు పరిశుద్ధసంఘముగా కూడవలెను. మిమ్మును మీరు దుఃఖపరచుకొని యావెకు హోమము చేయవలెను...లేవీ 23:27"

## 7. חַג הַסֻּכּוֹת

### ఖాగ్ హసుక్కోత్ - పర్ణశాలల పండుగ

"నీవు ఇశ్రాయేలీయులతో ఇట్లనుము ఈ యేడవ నెల పదునయిదవ దినము మొదలుకొని యేడు దినములవరకు యావెకు పర్ణశాలల పండుగను జరుపవలెను...లేవీ 23:34"